TELANGANA
RESOURCE CENTRE
"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

హైదరాబాద్, 05.07.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"తెలంగాణలో పరిశ్రమల స్థాపన-పునరుద్ధారణ-సమస్యలు-సౌలభ్యాలు"**అనే అంశంపై 129 వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ చర్చలో శ్రీ బి. రణధీర్ రెడ్డి, రిటైర్డ్ డిజిఎం, ఎపిఐడిసి, శ్రీ ఎం. వెంకటేశ్వర్లు, ప్రెసిడెంట్, టిఇసిసిఐ, శ్రీ డి.అశోక్ కుమార్, సెక్రటరీ, టిఇసిసిఐ, శ్రీ బోనకుర్తి సోమేశ్వర్, కో-ఆర్డినేటర్ టిఆర్‌సి. ....వక్తలుగా పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి ప్రస్తావన వస్తూనే ఉన్నది. 60 సం॥ల సుదీర్ఘ పోరాటం చేసిన తర్వాత ఏర్పడ్డ నూతన రాష్ట్రంపై యావత్ తెలంగాణ ప్రజలు తమ భవిష్యత్‌పై అనేక ఆశలు పెటుకుని ఉన్నారు. అనేక వనరులు, సకల సౌకర్యాలు ఉన్న దక్కన్ ప్రాంతం నిజాం కాలంలో స్వతంత్ర సంస్థగా ఉన్నప్పుడు, హైద్రాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన తర్వాత హైద్రాబాద్ రాష్ట్రంలో అనేక పరిశ్రమలు ప్రభుత్వరంగంలో నెలకొల్పబడటం జరిగింది. 1871లో సింగరేణి బొగ్గగనులు పరిశ్రమ నుంచి ఐరన్ ఫ్యాక్టరీలు, దక్కన్ గ్లాస్ ఫ్యాక్టరీ, డిబిఆర్ మిల్స్, వరంగల్ అజాంజాహీ మిల్స్, సిర్పూర్ పేపర్ మిల్, నిజాం షుగర్ ఫ్యాక్టరీ, ఆల్విన్ మెటల్స్, లామినేషన్ ప్రొడక్ట్స్ లాంటి అనేక పరిశ్రమలు స్థాపించడం జరిగింది. కానీ హైద్రాబాద్ రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రం కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడిన తర్వాత అనాదిగా ఈ ప్రాంతానికి అన్నం పెట్టిన అనేక పరిశ్రమలు కుట్రపూరితంగా మూయించి ఆంధ్ర పారిశ్రమికవేత్తలు నిలదొక్కుకున్నారు. దీనివల్ల లక్షలమంది తెలంగాణ కార్మికులు రోడ్డున పడిపోయారు. లక్షలాది కుటుంబాలు దిక్కులేని స్థితిలోకి వెళ్ళాయి. ప్రైవేటు పరిశ్రమలలో, ప్రభుత్వ పరిశ్రమలలో మొత్తం ఆంధ్రప్రాంతంవారిని నియమించడంవలన తెలంగాణ ప్రాంతం వారికి ఉద్యోగాలు లేకుండాపోయాయి. అంతేకాక వేలాది ఎకరాల భూమి ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పి రియల్‌ఎస్టేట్ అధికారులైనారు. అజాంజాహీ మిల్లు, నిజాం షుగర్ ఫ్యాక్టరీల స్థలాలగురించి చూస్తే మనకు పూర్తిగా అర్థమవుతుంది. అంతేకాక ఈ ప్రైవేట్ కెమికల్ వ్యాపారాలవల్ల తెలంగాణ భూములు వ్యవసాయ భూములు కాలుష్యపరమై ఎడారులుగా మారాయి. కాబట్టి నూతన రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కేవలం వృద్ధి కాకుండా పేద, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు పచ్చగా బతుకునిచ్చే పరిశ్రమలను ఏర్పాటు చేయాలి. ఫుడ్ ప్రొడక్ట్సు, ఉత్పత్తి అధారిత పరిశ్రమలు, ప్రాధమిక అవసరాలను తీర్చగలిగిన ఉత్పత్తి విధానాన్ని ప్రభుత్వం అనుసరించాలి. వస్త్ర పరిశ్రమ, నూనె మిల్లులు, ఫుడ్ ప్రాసెసింగ్, వాహన పరిశ్రమలు, ఖనిజాధార పరిశ్రమలు, సిమెంట్, ఇంజనీరింగ్, స్పిన్నింగ్ మొ॥ పరిశ్రమలను, సేవారంగ పరిశ్రమలను నెలకొల్పాలి అని వక్తలు పేర్కొన్నారు. అసలు అభివృద్ధి అంటే ఏమిటి అనేదాన్ని ఈ సందర్భంగా చర్చించాలి. అభివృద్ధి అంటే కొందరి వ్యాపారం పెరగడం, కార్ఖానాలు, కంపెనీలు పెరగడం కాదు. శ్రమకు , పెట్టుబడికి మధ్య సమతుల్య అభివృద్ధి, సంపద సృష్టించే శ్రమ జీవుల జీవన ప్రమాణాల పెరుగుదల మొ॥ అభివృద్ధే నిజమైన అభివృద్ధి. కావున మానవ వనరుల నైపుణ్యం అందించడంలో లోపాలు జరిగాయి. కావునా అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మజీ, కె.ఎల్ నర్సింహారావు, రవీందర్‌గౌడ్, సురేష్, కృష్ణ, కొమ్మిడి నర్సింహారెడ్డి, పిట్టల శ్రీశైలం మొ॥ వారు పాల్గొన్నారు.

**నోట్:**

**రంజాన్ పవిత్రమాసం సందర్భంగా తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ శ్రీ ఎమ్. వేదకుమార్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందులో ముస్లిం సోదరులు, వక్తలు మరియు ఇతర మిత్రులు కలసి పాల్గొన్నారు.**

బోనకుర్తి సోమేశ్వర్
టిఆర్‌సి